
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | గురువారం 5 జూన్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-



# ఆర్డీటీ సంస్థనుకాపాడుకోవాల్సినన బాధ్యత అందరిదీ




- బొమ్మగాని పల్లిలో టెన్షన్ టెన్షన్
- స్వచ్ఛంగా తరలివస్తున్న ప్రజలు
- తక్షణం ఆర్డీటీకి ఎస్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేయాలి
- మాజీ ఎంపీ తలారి రంగయ్య పాదయాత్ర
- భారీగా పోలీసు బలగాలు
- అడుగడుగునా జన నీరాజనం

VicenteFerrer
Rural Development Trust

**అంకుశం ప్రతినిధి కళ్యాణదుర్గం, జూన్ 5 :**

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో సేవ్ ఆర్డిటి పేరుతో మాజీ ఎంపీ తలారి రంగయ్య చేస్తున్న పాదయాత్రకు జనం నుంచి విశేష స్పందన వస్తుంది గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రజలు తరలివస్తూ సంఘీభావం తెలుపుతున్నారు తలారి రంగయ్యకు కు గ్రామాల్లో ఘన స్వాగతం పలుకుతున్నారు పోలీసులు ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు కల్పిస్తున్న తలారి రంగయ్య పాదయాత్రను కొనసాగిస్తున్నారు అడుగడుగునా పోలీసులు అడ్డుకుంటున్నప్పటికీ జనం తండోపతండాలుగా తరలివస్తుండడంతో పోలీసులు ఏమీ చేయలేని పరిస్థితిలో మౌనంగా ఉంటున్నారు రెండవ రోజు తలారి రంగయ్య పాదయాత్రను ఉదయం ప్రారంభించారు అన్ని గ్రామాల్లో తిరుగుతూ ఆర్డిటి చేసిన సేవలను ప్రజలకు వివరిస్తూ తలారి రంగయ్య పాదయాత్ర కొనసాగుతుంది ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ - మిగతా2లో





# చెట్లతోనే మానవాళి మనుగడ

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- హరితాంధ్ర ప్రదేశ్ కోసం కోటి మొక్కలు నాటుతున్నాం
- ఏపీలో 2047 నాటికి 50 శాతం పచ్చదనమే లక్ష్యం
- నాటిన మొక్కల పరిరక్షణ బాధ్యత అందరిదీ...
- చెట్లు తొలగిస్తే కఠిన చర్యలు : మంత్రి సవిత హెచ్చరిక



**అంకుశం ప్రతినిధికృష్ణా : జూన్ 5**

చెట్లతోనే మానవాళి మనుగడ సాధ్యమని, హరితాంధ్ర ప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం %డ% వన మహోత్సవం సందర్భంగా గురువారం పోరంకిలో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనం పెంపుదలకు కట్టుబడి ఉన్నామంటూ స్థానికులతో మంత్రి సవిత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఇంటి నుంచే ప్రారంభం కావాలన్నారు. ప్లాస్టిక్ - మిగతా2లో

# చాగంటి కోటేశ్వరరావును పరామర్శించిన సానా సతీష్

**అంకుశం ప్రతినిధి హైదరాబాద్ జూన్ 5**

ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు ను రాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు పరామర్శించారు ఇటీవలనే చాగంటి కోటేశ్వరరావు మోకాళ్ళకు శస్త్ర చికిత్స చేసుకున్నారు ఆ విషయం తెలుసుకున్న రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు చాగంటి ఇంటికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు చాగంటి త్వరగా కోలుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని సానా సతీష్ బాబు ఆకాంక్షించారు చాగంటి కోటేశ్వరరావు చిన్నప్పుడు నాకు గురువు అని అన్నారు సానా సతీష్ బాబు గురువు గారి ఆశీస్సులు తీసుకున్నారు





# పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తాం

- కోటి మొక్కలు నాటి.. వాటిని సంరక్షించడమే తమ లక్ష్యం
- ఒకప్పుడు ఇంటి చిరునామాకు మొక్కలు, చెట్లు ఆనవాళ్లుగా ఉన్నాయి
- ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవు కానీ, ప్రకృతిని ప్రేమించే వ్యక్తి మనకు సీఎంగా ఉన్నారు



## రాష్ట్రవాప్తంగా వైఎస్సార్‌సీపీ

# రౌండ్ టేబుల్ సమావేశాలు

- ఈ నెలాఖరిలోగా ఉమ్మడి 13 జిల్లా కేంద్రాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలి
- కూటమి ప్రభుత్వ ఏడాది వైఫల్యాలపై వెన్నుపోటు దినం నిరసన ర్యాలీలకు ప్రజల నుంచి విశేష స్పందన



## స్వర్ణాంధ్ర అంటే ఆదాయం మాత్రమే కాదు..

# ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ

- ప్రధాని మోదీ సూచనలు పరిగణలోకి తీసుకోండి
- గత ప్రభుత్వంలో సీఎం హెలికాప్టర్‌లో వస్తున్నా చెట్లు నరికేశారు: చంద్రబాబు
- అటవీ విస్తీర్ణం పెంచడంలో దేశానికే ఏపీ ఆదర్శంగా నిలవాలి
- ప్లాస్టిక్ వినియోగం మనుషులకే కాదు.. జంతువులకూ ప్రమాదంగా మారింది.
- మనం తినే తిండి, పండించే పంటలు ప్లాస్టిక్ మయం అవుతున్నాయి.




**అమరావతి**

నేడు ఒక్కరోజే కోటి మొక్కలు నాటుతున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ ఏడాది 5 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. అమరావతి పరిధి అనంతవరం ఏడీసీఎల్ పార్కులో 'వన మహోత్సవం' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంత్రి నారాయణతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడారు. "రాష్ట్రంలో అడవులను 37 శాతానికి పెంచాల్సిన అవసరం ఉంది. అటవీ విస్తీర్ణం పెంచడంలో దేశానికే ఏపీ ఆదర్శంగా నిలవాలి. గత ప్రభుత్వం చెట్లు నరకడం తప్ప సంరక్షించింది లేదు. అప్పుడు సీఎం హెలికాప్టర్‌లో వస్తుంటే కూడా చెట్లు నరికారు. అలా నరికితే కొన్ని దేశాల్లో జైల్లో పెడతారు. మొక్కలు పెంచని వారికి గాలి పీల్చే హక్కు ఎక్కడిది? స్వర్ణాంధ్ర

# రాష్ట్రవాప్తంగా వైఎస్సార్‌సీపీ రౌండ్ టేబుల్ సమావేశాలు

**తాడేపల్లి:** వైఎస్సార్‌సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్లు, అనుబంధ విభాగాల రాష్ట్ర అధ్యక్షులు, ముఖ్య నాయకులతో పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెలాఖరిలోగా ఉమ్మడి 13 జిల్లా కేంద్రాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ నిర్ణయించింది. చంద్రబాబు పాలన ఏడాది వైఫల్యాలు, వైఎస్ జగన్ తీసుకొచ్చిన వివిధ కార్యక్రమాలను నిర్వీర్యంపై వివిధ రంగాల ప్రముఖులతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించనున్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ నేతలతో సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వ ఏడాది వైఫల్యాలపై వెన్నుపోటు దినం నిరసన ర్యాలీలకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. "ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నా.. ప్రభుత్వ వైఫల్యాలపై వైఎస్సార్‌సీపీ పోరాటాలకు కొనసాగింపుగా ఈ నెలాఖరిలోగా ఉమ్మడి 13 జిల్లా కేంద్రాల్లో వైఎస్సార్‌సీపీ రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిద్దాం" అని సజ్జల పిలుపునిచ్చారు. "ఈ సమావేశాల్లో కీలక రంగాలకు సంబంధించి గతంలో వైఎస్ జగన్ పాలన, ఈ ఏడాదిలో ఏ విధంగా నాశనం చేశారనేది, ఒక్కో రంగాన్ని ఎలా నిర్వీర్యం చేశారనేది చెప్పాలి. వ్యవస్థలు నాశనం చేయడం, ఏ విధంగా అరాచకం చేస్తున్నారనేది, ప్రభుత్వ వైఫల్యాలపై స్పష్టంగా చర్చ జరిగి ప్రజల్లోకి వెళ్ళాలి. విద్యార్థులు, మహిళలు, యువత, రైతులు ఇలా ప్రతి ఒక్కరికి సంబంధించి ఈ రౌండ్ టేబుల్ సమావేశాల్లో చర్చ జరగాలి. కూటమి ప్రభుత్వ అరాచక పాలన ద్వారా రాష్ట్రం ఎలా నష్టపోయిందనేది చెప్పగలగాలి. రెడ్‌బుక్ పాలన పేరుతో చేస్తున్న అరాచకాలు ఇలా అన్నీ



బయటికి రావాలి" అని సజ్జల చెప్పారు. ఉమ్మడి 13 జిల్లాల ప్రధాన కేంద్రాల్లో 13 రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేద్దాం. ఆయా రంగాల్లోని నిష్ణాతులు, మేధావులు, సివిల్ సొసైటీ సభ్యులు, రిటైరైన అధికారులు, రిటైర్డ్ ప్రొఫెసర్లు, సోషల్ వర్కర్‌లు, రైతుసంఘం నాయకులు, అనుభవమున్న తటస్థులు ఇలా అందరినీ భాగస్వామ్యం చేద్దాం" అని సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో పార్టీ ప్రధాన కార్యదర్శులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వేంపల్లి సతీష్ రెడ్డి, పూడి శ్రీహరి, గడికోట శ్రీకాంత్ రెడ్డి, పార్టీ కేంద్ర కార్యాలయ ఇంఛార్జ్, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కళ్యాణి, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీఎస్ నాగిరెడ్డి మాట్లాడుతూ అన్ని విభాగాలను సమన్వయం చేస్తూ ఈ రౌండ్ టేబుల్ సమావేశాలను విజయవంతం చేద్దామన్నారు.

## స్వర్ణాంధ్ర అంటే ఆదాయం మాత్రమే కాదు..

# ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ

-మొదటిపేజీ తరువాయి

ఆదాయం మాత్రమే కాదు.. ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ గ్లోబల్ వార్మింగ్ ప్రపంచానికే పెద్ద సవాల్‌గా మారింది. దీంతో వాతావరణంలో మార్పులు వస్తున్నాయి. పద్మశ్రీ వనజీవి రామయ్య నా వద్దకు ఎప్పుడు వచ్చినా.. మొక్క తీసుకుని వచ్చేవారు. ఆయన్ను అందరం స్మరించుకోవాల్సిన అవసరముంది. ఇవాళ 16 రకాల మొక్కలు నాటాం. మూడేళ్ల వరకు మనం మొక్కను కాపాడితే తర్వాత అదే పెరుగుతుంది. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం కూడా పర్యావరణ పరిరక్షణలో కీలకమైంది. స్వర్ణాంధ్ర అంటే కేవలం ఆదాయం పెంచడం మాత్రమే కాదు. ఆరోగ్యం, పర్యావరణాన్ని రక్షించుకోవడమూ అందులో భాగమే. నా మనసుకు బాగా దగ్గరగా ఉండే సబ్జెక్ట్ పర్యావరణ పరిరక్షణ. ప్లాస్టిక్ వినియోగం మనుషులకే కాదు.. జంతువులకూ ప్రమాదంగా మారింది. మనం తినే తిండి, పండించే పంటలు ప్లాస్టిక్ మయం అవుతున్నాయి. కొందరు చికెన్ వ్యర్థాలను చేపల పెంపకంలో వాడుతున్నారు. చేపలకు చికెన్ వ్యర్థాలు వేస్తే... అనారోగ్య సమస్యలు వస్తాయి. స్వార్థంతో కాకుండా అందరం భావితరాల కోసం బతకాలి. రాయలసీమలో హార్టికల్చర్ బాగా అభివృద్ధి చెందుతోంది. చెత్త నుంచి కూడా సంపద సృష్టించే మార్గాలు ఉన్నాయి. వరి వ్యర్థాల నుంచి కూడా బయో ఫ్యూయల్ తయారు చేసే అవకాశం ఉంది. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రయత్నాలను గతంలోనే ప్రారంభించాం. తెదేపా ప్రారంభించిన ప్రయత్నాలను గత వైకాపా ప్రభుత్వం మధ్యలోనే నిలిపివేసింది. అని చంద్రబాబు అన్నారు.

**రీసైక్లింగ్ అంశంలో శాఖల మధ్య సమన్వయం అవసరం**



రీసైక్లింగ్‌పై ప్రత్యేక పాలసీ తీసుకురావాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. జూన్ 05వ తేదీ.. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం. ఈ సందర్భంగా వారు మొక్కలను నాటారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రీసైక్లింగ్ అంశంలో శాఖల మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు. రాజధాని అమరావతిలో పచ్చదనం పెంచేందుకు ప్రధాని నరేంద్రమోడీ చేసిన సూచనలు సైతం పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మియావాకీ గార్డెన్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలంటూ దిశానిర్దేశం చేశారు. మలేషియా, సింగపూర్, సౌత్ కొరియా, జపాన్, అమెరికాలో మియావాకీ విధానాలపై దృష్టి సారించాలని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. పంచాయతీ రాజ్, పట్టణాభివృద్ధి, కాలుష్య నియంత్రణ మండలి తదితర శాఖల సమన్వయంతో ప్రతీ 15 రోజులకోసారి రీసైక్లింగ్ విధానంపై తనకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సైక్లింగ్‌పై మూడు ప్రాంతాల్లో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసి.. మొబైల్ వాహనం ద్వారా కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణతోపాటు పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. మరోవైపు రాజధాని అమరావతిని కూటమి ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఆ క్రమంలో ఆ ప్రాంతలో 30 శాతం బ్లూ అండ్ గ్రీన్ ఉండేలా నిర్మాణాలను ప్రభుత్వం చేపడుతోంది. భవిష్యత్తులో కనీసం 2 నుంచి 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు తక్కువ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటుంది. ఇంకా చెప్పాలంటే.. సింగపూర్, జపాన్‌తో సంప్రదించి అక్కడ ప్లాంటేషన్ ఎలా ఉందో.. అదే తరహాలో ఇక్కడ సైతం ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

# మంత్రులకు సుతి మెత్తని క్లాస్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశంలో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రులు మాట్లాడే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంత్రుల మధ్య సమన్వయం కొరవడితే నవ్వుల పాలవుతామని, ఒకే అంశంపై మాట్లాడేటప్పుడు అందరూ ఒకే విధంగా మాట్లాడితే ప్రజల్లోకి సరైన పద్ధతిలో వెళుతుందని చంద్రబాబు అన్నారు. అంతే తప్ప ఎవరికి వారు ఒకే అంశంపై వేర్వేరు విధంగా మాట్లాడితే ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకత పెంచుకునే అవకాశముందని చెప్పారు. అందుకే మాట్లాడే ముందు మంత్రులు సబ్జెక్ట్ పై అవగాహనకు వచ్చి మాట్లాడాలని, సమన్వయంతో వ్యవహరించాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా మంత్రులందరూ చంద్రబాబుకు అభినందనలు తెలిపారుకొందరు మంత్రుల పనితీరును... అయితే మంత్రులు ఇంకా పనితీరును మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉందని, కేవలం శాఖపరమైన విషయాలు మాత్రమే కాకుండా పార్టీ సంబంధిత విషయాలను గ్రౌండ్ లెవెల్లో ఏం జరుగుతుందన్నది ఎప్పటికప్పుడు తెలుసుకుని తమకు కేటాయించిన జిల్లాల్లో పరిస్థితులను తమకు తెలియజేయాలని కోరారు. అలాగే కార్యకర్తలకు న్యాయం జరిగేలా ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని కూడా చంద్రబాబుఅన్నారు. ఈ ఏడాదిలో అనేక మంది కొత్తగా మంత్రి పదవులు చేపట్టారని, వచ్చేఏడాదికి పనితీరును మరింత మెరుగుపర్చుకోవాలని చంద్రబాబు సూచించారు. చాలా మంది మంత్రుల పనితీరు బాగుందని, అయితే కొందరు మాత్రం కొంత తమ వ్యవహారశైలితో పాటు పనితీరులో కూడా మార్పులు చేసుకోవాలని ఆయన అన్నారు... ప్రత్యర్థి పార్టీ నేతల అరెస్ట్‌ల గురించి ఆలోచించవద్దని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేసి ఉంటే ఖచ్చితంగా అరెస్ట్ అవుతారని చంద్రబాబు తెలిపారు అది జగన్ అయినా మరొకరయినా ఒకటే న్యాయం ఉంటుందని అన్నారు. నిత్యం ప్రజల్లో మమేకమవుతూ ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, సోషల్ మీడియాలో పాటు పత్రికల్లో వచ్చే వార్తలకు కూడా మంత్రులు స్పందించాలని, లేకపోతే అందులో వచ్చే వార్తలు నిజమని ప్రజలు భావించే అవకాశముంటుందని, ఆ ఛాన్స్ ఎవరూ తీసుకోవద్దని అన్నారు. ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మంత్రులు ముందుండాలని కూడా చంద్రబాబు మంత్రులను ఆదేశించారు.

**ఏడాది పాలనపై బాగుందనే ఫీలింగ్**

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కావస్తుంది. ఈ ఏడాది పాలనలో చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజలు ఏమనుకుంటున్నారన్న దానిపై చర్చ జరుగుతుంది. అయితే కూటమి ప్రభుత్వంపై పెద్దగా వ్యతిరేకత కనిపించడం లేదు. ఏడాది మాత్రమే కావడంతో ప్రజలు ఇంకా ఒక నిర్ణయానికి రాలేకపోతున్నారు. అదే సమయంలో జగన్ ఐదేళ్ల పాలనతో బేరీజు వేసుకుని చూస్తే ఇటు పరవాలేదని చెప్పలేని పరిస్థితి. అటు బాగా లేదని అనలేని స్థితి ఉంది. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ప్రతి ఒక్కరి మనసులో అభివృద్ధి జరగాలని ఆశిస్తారు. అదే సమయంలో మన రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ధీటుగా ఉండాలని భావిస్తారు. అయితే ఏడాదిలో చంద్రబాబు ప్రభుత్వం ప్రజల అంచనాలు, ఆలోచనలు అందుకోలేకపోయిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.. రోడ్లు బాగుండాలని కోరుకుంటారు. పరిశ్రమలు రావాలని అనుకుంటారు. పది మందికి ఉపాధి అవకాశాలు దక్కాలని ఆశిస్తారు. నిరుద్యోగ సమస్య లేకుండా తక్కువ ధరలకు నిత్యావసరాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు సహజంగా కోరుకుంటారు. ఈ విషయాల్లో కూటమి ప్రభుత్వానికి మంచి మార్కులే పడతాయి. ఎందుకంటే వచ్చిన వెంటనే రహదారులను మరమ్మతులు చేశారు. పరిశ్రమలు కూడా ఒక్కొక్కటి వస్తున్నాయి. ఉపాధి అవకాశాలు మెరుగయితాయన్న భావన ప్రజల్లో ఉంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నుంచి సహకారం అందుతుండటంతో నిధులు సమకూరడంతో పాటు పరిశ్రమలు కూడా త్వరగానే వస్తాయని ప్రజలు భావిస్తున్నారు. అయితే మిగిలిన తొమ్మిది నెలల్లో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకుంటే పరవాలేదని పించేలా ఉందని ప్రజలు అంటున్నారు. అదే సమయంలో సంక్షేమ పథకాలపై మాతరం పేద, దిగువ మధ్యతరగతి ప్రజలు పెదవి విరుస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛను నాలుగు వేల రూపాయలకు పెంచడం ఒకే. అదే సమయంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అందచేస్తున్నారు. అంతకు మించి రైతులకు, మహిళలకు, విద్యార్థులకు సంబంధించిన పథకాలను గ్రౌండ్ చేయలేకపోవడంతో ఒకింత ఆ వర్గం ప్రజలు మాత్రం పెదవి విరుస్తున్నారు. జగన్ హయాంలో తమ బ్యాంకు అకౌంట్లో డబ్బులు ఉండేవని, కానీ కూటమి సర్కార్ ఏర్పాటయిన ఏడాదిలో అకౌంట్ లోకి పైసా పడకపోవడంపై ఒకింత అసంతృప్తి కనిపిస్తుంది. కానీ చంద్రబాబు మాత్రం గత ప్రభుత్వం పది లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిందని, వరసగా అన్ని పథకాలను అమలు చేస్తామని, ఇచ్చిన హామీలతో క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పడం ఒకింత ఊరటనిచ్చే అంశమే. ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ పథకాన్ని అందచేయనున్నారు. అలాగే తల్లికి వందనం పథకాన్ని కూడా అమలు చేస్తామని ప్రకటించారు. కానీ ఒకేసారి కాకుండా విడతల వారీగా జమ చేస్తామని చెప్పడం ఒకింత ప్రజల్లో అసహనంకలుగుతుంది. రెండు నుంచి మూడు వేలు వస్తే ఉపయోగం ఏంటని ప్రశ్నిస్తున్నారు. మరొకవైపు ఆగస్టు పదిహేనో తేదీ నుంచి ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు అందిస్తుండటంతో రానున్న కాలంలో ఈ ఒపీనియన్ లో మార్పు వచ్చే అవకాశముందన్న భావనలో టీడీపీ నేతలున్నారు.

## ఆర్డీటీసంస్థనుకాపాడుకోవాల్సినన బాధ్యత అందరిదీ

-మొదటిపేజీ తరువాయి

పేదలపాలిట పెన్నిధిసంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని జిల్లాలోని ప్రతి ఒక్కరూ కలసి రావాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య పిలుపునిచ్చారు గత 55 సంవత్సరాలుగా జిల్లాలో బడుగు బలహీన వర్గాల దళితుల సంక్షేమం కోసం ఆర్డిటి సంస్థఅనేక కార్యక్రమాలు తీసుకున్నదని తలారి రంగయ్య గుర్తు చేశారు ఉందన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన 'ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర' గురువారం బ్రహ్మసముద్రం మండలంలో కొనసాగింది. తలారి రంగయ్య పాదయాత్రకు జనం నుంచి విశేష స్పందన వస్తుంది పెద్ద ఎత్తున ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు విద్యార్థి యువజన సంఘాలు సంఘీభావం తెలుపుతూ పాదయాత్రలో పాల్గొంటున్నారుబొమ్మగానిపల్లి తండా వద్ద యువజన విభాగం నాయకులు తలారి రంగయ్యకు సంఘీభావం తెలిపి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తలారి రంగయ్య మాజీ ఎంపీ మాట్లాడుతూ ఐదున్నర దశాబ్దాలుగా ఆర్డీటీ సంస్థ ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతోందని, ఎంతో మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. నిరుపేదలకు విద్య, వైద్యాన్ని అందించి సొంతింటి కలను సాకారం చేసిందని తెలిపారు. ఏడాది కాలంగా ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేయకపోవడంతో ఆర్డీటీ అందిస్తున్న సేవలకు అంతరాయం కలుగుతోందన్నారు. తక్షణం ఆర్డీటీ సంస్థకు ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ (ఎఫ్‌సీఆర్ఏ) రిజిస్ట్రేషన్‌ను రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఆర్డీటీ సంస్థ మత సంస్థ కాదని, మానవత్వంతో సేవలు అందిస్తున్న విషయాన్ని గుర్తించాలని కోరారు. ఇటీవల ఆర్డీటీ సంస్థ ఏటా నిర్వహిస్తున్న ఆర్డీటీ సెట్‌ను నిలిపివేయడంతో ప్రతిభ ఉన్న పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆటంకం కలిగిందన్నారు. ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ కాకపోతే భవిష్యత్‌లో మరిన్ని సేవలు ఆగిపోతాయని, తలారి రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారుదీని వల్ల అంతిమంగా పేదలకే నష్టం వాటిల్లుతుందని చెప్పారు. ఆర్డీటీ మనుగడ ప్రశ్నార్థకంగా మారితే భవిష్యత్‌లో గ్రామగ్రామాన ఉద్యమం ప్రారంభం అవుతుందని తలారి రంగయ్య అన్నారుఅన్నారు. తలారి రంగయ్య పాదయాత్రకు మద్దతుగా గురువారం వైఎస్ఆర్సిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్ పాల్గొని సంఘీభావం తెలిపారుకార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు దాదా ఖలందర్, ప్రతాప్, యువజన విభాగం కళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షుడు తలారి చరణ్, యువజన విభాగం జిల్లా కార్యదర్శులు మైను, వేణుగోపాల్, వాలంటీర్ విభాగం కళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షుడు షెక్షా, విద్యార్థి విభాగం కళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షుడు అజయ్, వైసీపీ ఎస్టీ సెల్ అనంతపురం నగర ఉపాధ్యక్షుడు అంజినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లతోనే మానవాళి మనుగడ



-మొదటిపేజీ తరువాయి

వినియోగానికి అందరూ దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పచ్చని చెట్టుతోనే మానవాళి మనుగడ సాధ్యమని స్పష్టంచేశారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచి హరితాంధ్ర ప్రదేశ్ ఆవిష్కరణకు, పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీనిలో భాగంగా ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పండగలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పచ్చదనం 30.5 శాతం ఉందన్నారు.ప్రతి ఏటా రాష్ట్రంలో పచ్చదనం 1.50 శాతం పెంచేలా సీఎం చంద్రబాబు ప్రణాళికలు రూపొందించారన్నారు. 2033 నాటికి 37 శాతం, 2047 నాటికి 50 శాతానికి పచ్చదనం పెంచేలా లక్ష్యంగా నిర్ణయించారన్నారు. నాటే ప్రతి మొక్కకూ జియో ట్యాగింగ్ చేస్తున్నట్లు వెల్లడించారరు. మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యత కూడా అందరూ తీసుకోవాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తోందన్నారు. రాజధాని అమరావతి, పోలవరం పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు. అదే సమయంలో పచ్చదనం పెంపుదలకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు.

**చెట్లు తొలగిస్తే కఠిన చర్యలు**

రోడ్డుకిరువైపులా, కాలువ గట్లపై ఉన్న చెట్లను తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత హెచ్చరించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపుదలకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. పర్యావరణానికి నష్టం కలిగేలా వ్యవహరిస్తే సహించేది లేదని స్పష్టంచేశారు. చెట్ల పెంపకం బాధ్యత అందరిదన్నారు. ప్రతి ఇంటి ముందు, శుభ కార్యానికీ మొక్కలు నాటేలా అందరూ ముందుకు రావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

**చెట్లు తొలగించిన జగన్**

మనిషికి ప్రాణావాయువు అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడే చెట్ల పెంపకం కోసం సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధిక ప్రాధాన్య మిస్తున్నారి మంత్రి సవిత వెల్లడించారు. 2014-19 సమయంలోనూ సీఎం చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. జగన్ అందుకు విరుద్ధంగా వ్యవహరించారన్నారు. ప్యాలెస్ దాటి పర్యటనకు వచ్చినప్పుడు గాల్లో తిరిగిన జగన్... రోడ్డుపై ఉండే చెట్లు తొలగించారని మంత్రి సవిత మండిపడ్డారు. అంతకుముందు వనమహోత్సవంలో పాల్గొనడానికి పోరంకి వచ్చిన మంత్రి సవితకు కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు వీరంకి గురమూర్తి, ఈశ్వర్, పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ బంధువని సీఐ పొగరు, తలబిరుసుతో మాట్లాడారు'

తాడేపల్లి: వైఎస్సార్‌సీపీ వెన్నుపోటు దినం కార్యక్రమానికి జనం నుంచి అద్భుతమైన స్పందన లభించిందన్నారు మాజీ మంత్రి అంబటి రాంబాబు. వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు యత్నించినా, దాన్ని అధిగమించి ప్రజలు సక్సెస్ చేశారనే విషయం కూటమి ప్రభుత్వం గ్రహించాలన్నారు. ఈరోజు(గురువారం) తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడిన అంబటి.. ఇప్పటికైనా చంద్రబాబు పాలన గురించి ఆలోచించాలని హితవు పలికారు. ' కూటమి ప్రభుత్వం ఏడాది పాలన మోసపూరితంగా ఉందని వైసీపీ వెన్నుపోటు దినం నిర్వహించాం.వైఎస్సార్‌సీపీ వెన్నుపోటు దినం కార్యక్రమానికి జనంనుంచి అద్భుతమైన స్పందన లభించింది.వెన్నుపోటు దినం కార్యక్రమం అడ్డుకునేందుకు పోలీసులతో ప్రయత్నించారు.ఏడాదిగా వైఎ?స్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై వందలాది తప్పుడు కేసులుపెట్టి వేధించారు. సోషల్ మీడియా యాక్టివిస్టులను జైళ్లకు పంపించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పండగలా నిర్వహించాలని పిలుపునిస్తే పెద్దగా స్పందన రాలేదు.ఇప్పటికైనా కూటమి నేతలు బుద్ధి తెచ్చుకోవాలి. దోచుకునే బ్యాచ్‌కే పండుగ. చంద్రబాబు ఇప్పుడైనా తన పాలన గురించి ఆలోచించాలి .రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండో ఏడాది పూర్తైన సమయంలో వెన్నుపోటు-2 సమయానికి జనం తిరగబడొచ్చు.వెన్నుపోటు దినం కార్యక్రమానికి వెళ్తున్న నన్ను పట్టాభిపురం సీఐ అడ్డుకున్నారు. సీఐకి మంత్రి లోకేష్ సపోర్ట్. బెదిరించి, భయపెట్టాలని చూశారు.

# మొక్కలు నాటిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి






పచ్చని చెట్లను కాపాడుకుందాం ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదాం

చెట్లను నరకకుండా చూద్దాం అటవీ సంపదను కాపాడుకుందాం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,

**అంకుశం న్యూస్ పుట్టపర్తి జూన్ 5:** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎద్దుల కొండ ప్రాంతంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జిల్లా కలెక్టర్ చేతన్ జిల్లా డివిజన్ అధికారులు ప్రజలు సత్యసాయి బాబా సేవాదళ్ సభ్యులు పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ ప్రాధాన్యత గురించి భావితరాలకు చెట్లు ఆవశ్యకత గురించి వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతన్ అందరి చేత పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు పర్యావరణాన్ని కాపాడుకుందాం అని ఇది ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని ప్రతి నీటి బొట్టును ఆధా చేసుకుందామని ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధిద్దామని ప్రతిజ్ఞ చేయించారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా పుట్టపర్తి లోని ఎద్దుల కొండలో మొక్కలు నాటామని పర్యావరణాన్ని రక్షించే ఈ బృహత్తర కార్యక్రమంలో నేను పాల్గొనడం చాలా ఆనందాన్ని ఇస్తుందని. చెట్లు మానవ జీవన మనుగడకు ఎంతో ఉపయోగపడతాయని. ప్రతి ఒక్కరూ విధిగా చెట్లను నాటి మరొకరికి ఆదర్శంగా నిలచి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని పచ్చని చెట్లు ప్రగతికి సోపానం అని నేటి కాలంలో పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వంటి వస్తువులను పూర్తిగా నిషేధించాలని. అంతేకాకుండా వర్షాలు సమృద్ధిగా కురవాలి అన్న కాలుష్యాన్ని నివారించి ఆరోగ్యపరమైన ఆక్సిజన్ మానవ జీవన మనుగడకు అందించాలన్న చెట్లు ఎంతో అవసరం అని అటువంటి చెట్లను నరకకుండా అటవీ సంపదను కాపాడుకొని భావితరాలకు మనం బాసటగా నిలుస్తూ. చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతి నీటి చుక్క కూడా వృధా చేయకుండా కాపాడుకుందామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, తో పాటు శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ చేతన్, ఆర్డీవో సువర్ణ, డీఎస్పీ విజయ్ కుమార్, సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, జిల్లా అధికార యంత్రాంగం, అటవీ శాఖ అధికారులు,ఒకసారి సేవాదళ్ సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని చెట్లను నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వేరుశెనగ విత్తనాన్ని
# రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- : ప్రాసెసింగ్ కేంద్రాల్లో వేరుశెనగ విత్తన శుద్ధిని ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలి
- : పంటల సాగులో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలను వ్యవసాయ అధికారులు అందజేయాలి
- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,
- : విత్తనాలను నాణ్యత చూసి తీసుకోవాలి
- : జిల్లాకు ఎక్కువ వేరుశెనగ విత్తనం వచ్చేలా చర్యలు తీసుకోవాలి
- : రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత
- : ఆత్మకూరు మండలంలోని పంపనూరులో రైతులకు వేరుశెనగ విత్తనాలను పంపిణీ



**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 05 :** అనంతపురం జిల్లాలోని ప్రతి రైతుప్రభుత్వ సబ్సిడీతో అందజేస్తున్న వేరుశెనగ విత్తనాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పేర్కొన్నారు. ఆత్మకూరు మండలంలోని పంపనూరు గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రం వద్ద గురువారం నిర్వహించిన వేరుశెనగ విత్తన పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వేరుశెనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని పంపనూరులో ఏర్పాటు చేసుకోవడం హర్షదాయకమన్నారు. జిల్లాకు ఈ సీజన్ కు సంబంధించి 50,592 క్వింటాళ్ల వేరుశెనగ విత్తనాన్ని కేటాయించడం జరిగిందన్నారు. గతేడాది 40 శాతం ఎక్కువగా వర్షం జిల్లాలో వచ్చిందని, సకాలంలో రాకపోయినా కురిసిన వర్షం వల్ల భూగర్భజలం పెరిగిందని, ఈ ఏడాది కూడా 40 శాతం ఎక్కువ వర్షం వస్తుందని శాస్త్రవేత్తలు చెప్పారని, సకాలంలో వర్షం రావాలని కోరుకుంటున్నామన్నారు. వ్యవసాయ శాఖ గురించి చాలా విలువైన సలహాలను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఇస్తూ ఉంటారని, ఎమ్మెల్యే స్వతహాగా రైతు అని, పంటలు సాగు చేస్తూ ఉంటారని, వ్యవసాయంకు సంబంధించి వారు చాలా విలువైన సలహాలు, సూచనలు, మార్గదర్శనం ఇస్తూ ఉంటారని, వాటిని జిల్లా మొత్తం అమలు చేస్తామని, ఇందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. వేరుశెనగ లోడ్ గ్రామ స్థాయికి వచ్చినప్పుడు వ్యవసాయ అధికారులు తనిఖీ చేయాలన్నారు. జిల్లాలో 14 ప్రాసెసింగ్ కేంద్రాలు ఉండగా, వాటికి ప్రత్యేక అధికారులను నియమించాలని, విత్తన ప్రాసెసింగ్ ను ర్యాండంగా ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలన్నారు. గ్రామస్థాయిలో కూడా విత్తనాలను తనిఖీ చేయాలని, క్షేత్రస్థాయిలో విత్తన పంపిణీని అధికారులు పరిశీలించాలన్నారు.

– ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఖరీఫ్ లో వర్షం వస్తే పంటలు వేయాలని రైతన్నలు వేయికన్నులతో ఎదురుచూస్తున్నారని, వేరుశనగ విత్తనాలను రైతులు బాగున్నాయా లేదా అని నాణ్యత చూసి తీసుకోవాలన్నారు. నాణ్యత బాగుంటే తీసుకోవాలని లేకపోతే వెనక్కి ఇవ్వాలన్నారు. జిల్లాకు 50,592 క్వింటాళ్ల వేరుశెనగ విత్తనాన్ని కేటాయించడం జరగగా, విత్తన కేటాయింపు తక్కువగా వచ్చిందని, ఇంకా విత్తనం కూడా అవసరం అవుతుందని, రైతులు కూడా విత్తనాలు అడుగుతున్నారని, ఎక్కువ కూడా విత్తనం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతేడాది కూడా జిల్లాకు విత్తనం తక్కువగా వచ్చిందని, ఇంకా ఎక్కువ విత్తనం కావాలని సంబంధిత మంత్రి గారిని కూడా అడగడం జరిగిందని, జిల్లా కలెక్టర్ కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లి అవసరమైన ఎక్కువ విత్తనం వచ్చేలా చూడాలని కోరారు. లోటు లేకుండా రైతులకు అవసరమైన విత్తనాన్ని పంపిణీ చేయాలన్నారు. విత్తనాలు పక్కదారి పట్టకుండా చూడాలని, ఎవరికైతే ఉపయోగపడుతుంతో ఆ రైతులు మాత్రమే వేరుశెనగను తీసుకోవాలన్నారు. అవసరం లేకుండా విత్తనం తీసుకొని పక్కన అమ్ముకునేలా చేసుకోరాదని సూచించారు. అనంతరం రైతులకు వేరుశనగ విత్తనాలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పంపిణీ చేశారు.



– ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, ఎస్డీసి రామ్మోహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఏడీఏ రవి, ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, ఎంపిడిఓ విజయలక్ష్మి, ఆయా శాఖల అధికారులు, ఏవోలు సోమశేఖర్, శ్రీవాణి, రాకేష్, శశికళ, తదితరులు పాల్గొన్నారు.

# కక్కలపల్లి హెడ్మాష్టర్ గా గొర్తి వెంకటస్వామి



**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 5 :** అనంతపురం రూరల్ మండలం లోని కక్కలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా గొర్తి వెంకటస్వామి గురువారం బాధ్యతలు చేపట్టారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రపరచి, మొక్కలు కూడా నాటారు. రూరల్ మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఆదివారమే జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చారు. విడపనకల్ మండలం పాల్తూరు మెయిన్ స్కూల్ హెడ్మాష్టర్ గా పనిచేస్తున్న ఆయనను సాధారణ బదిలీల్లో భాగంగా ప్రభుత్వం ఇక్కడ నియమించింది. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఎం.ఏ., (ఆర్థిక శాస్త్రం) బి.ఎడ్., (సోషల్ స్టడీస్), ఎం.ఫిల్., పూర్తిచేశారు. సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్.జి.టి.) గా 1996 డి.ఎస్సీలో ఎంపికై ప్రాథమిక విద్యారంగంలో విశేష సేవలందిస్తున్నారు.
ప్రముఖ విద్యావేత్త, రాయలసీమ ప్రజా సమాఖ్య అధ్యక్షులు గొర్తి వెంకటస్వామి సుదీర్ఘ సేవలకు ఎన్టీఆర్ జాతీయ పురస్కారాన్ని గత ఏడాది అందుకున్నారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డును గతంలో అందుకున్నారు. ఈ ఏడాది జనవరిలో ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆయనకు పురస్కార ప్రదానం చేశారు. మూడు దశాబ్ధాలుగా విద్యారంగంలో విశేష సేవలందిస్తున్న గొర్తి వెంకటస్వామికి ఈ సందర్భంగా దుశ్శాలువా కప్పి, ప్రశంసాపత్రంతో పాటు జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు. విడపనకల్ మండలం పాల్తూరు మెయిన్ స్కూల్ హెడ్మాష్టర్ గా వెంకటస్వామి సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా, శ్రీవెంకటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ సలహాదారుగా, నల్లాని రాజేశ్వరి ఫౌండేషన్ ముఖ్య సలహాదారుగా ఆయన పనిచేస్తున్నారు. గతంలో యాడికి మండల ఉత్తమ టీచర్ గా రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ నుంచి అవార్డు పొందారు. సర్వేపల్లి రాధాకృష్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని 2022 సెప్టెంబర్ లో జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ చేతులమీదుగా అందుకున్నారు. ఎన్టీఆర్ శతజయంతోత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీవెంకట పద్మావతి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయనకు ఎన్టీఆర్ జాతీయ పురస్కారం లభించింది. తిరుపతి మాజీ ఎమ్మెల్యే ఎం. సుగుణమ్మ, తుడా మాజీ చైర్మన్ ఎం. నరసింహ యాదవ్ తదితరులు 2023 మే 9న తిరుపతి యూత్ హాస్టల్లో ఘనంగా సత్కరించారు. విద్యారంగంతో పాటు సాహిత్య, సాంస్కృతిక, కళా, సామాజిక సేవారంగాల్లో వెంకటస్వామి తన వంతు పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. పిల్లల సమగ్రాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు, పరిసరాల పరిశుభ్రత, ప్రజారోగ్య సంరక్షణ కోసం విశేషకృషి సాగిస్తున్నారని గుర్తుచేశారు. ప్రతిభ, నిబద్ధత, సేవాభావంతో ఎన్టీఆర్ జాతీయ పురస్కార గ్రహీత, డా. సర్వేపల్లి జాతీయ అవార్డు అవార్డు అందుకున్న గొర్తి వెంకటస్వామి కక్కలపల్లి ప్రాథమిక పాఠశాల హెడ్మాష్టర్ గా బాధ్యతలు స్వీకరించడం పట్ల పలువురు కవులు, టీచర్లు, తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తంచేశారు.

## పెదపూడి,గండ్రేడులలో స్కూల్స్ లను ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి.





**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 05:** పెదపూడి మండలం పెదపూడిగ్రామంలో శ్రీ విజ్ఞాన్ టాలెంట్ హైస్కూల్ ను, తరువాత ఇదే మండలానికి చెందిన గండ్రేడుగ్రామంలో ఎమ్. వి.బి ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ ను ప్రారంభించి, రెండు స్కూల్స్ లకు సంబంధించిన యాజమాన్యానికి అనుసరించి అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్కూల్స్ యాజమాన్యాలు విద్యార్థులపట్ల శ్రద్ధగా అంకిత భావంతో పనిచేసి తల్లితండ్రులు మన్ననలు పొందాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదపూడి మండల, పెదపూడి గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతలో కరోనా తొలి కేసు

కరోనాపై అప్రమత్తంగా ఉండండి.. ఎమ్మెల్యే దగ్గుపాటి

: వైద్య, మున్సిపల్ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్



**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 05 :** అనంతపురం నగరంలో తొలి కరోనా కేసు నమోదు కావడంతో వైద్య, మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. తొలి కేసు నమోదైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డీఎంహెచ్ఓ డాక్టర్ ఈ.బి.దేవి, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్, మున్సిపల్ కమిషనర్ బాలాస్వామితో ఫోన్ లో మాట్లాడారు. కరోనాపై నగరంలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నగరంలో ఎక్కడా అపరిశుభ్ర వాతావరణం ఉండకూడదని.. డ్రైన్లు శుభ్రంగా ఉండాలన్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం శానిటరీ సిబ్బంది కాలనీల్లో పర్యటించాలన్నారు. కాల్వల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. అలాగే డీఎంహెచ్ఓ, సూపరింటెండెంట్ లు కరోనాపై ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. కరోనా బాధితురాలి కాంటాక్టులను గుర్తించి.. తగిన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు. ముందుగా ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వాసుపత్రిలో కరోనా వార్డులు, అందులో అన్ని సౌకర్యాలు, మందులు సిద్ధంగా ఉంచాలన్నారు. ఏవైనా అవసరం అయితే వెంటనే ఇండెంట్ పెట్టాలని.. తాను కూడా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, మంత్రితో మాట్లాడుతానన్నారు. ప్రజలు కరోనా విషయంలో ఆందోళన చెందవద్దని అయితే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

## బక్రీద్ పండుగను మత సామరస్యంతో ప్రశాంతంగా జరుపుకోండి

జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 5:** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ముస్లిం ప్రజలు బక్రీద్ పండుగను మత సామరస్యంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఆయా ముస్లిం మత పెద్దలతో ఈరోజు ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ముస్లిం మత పెద్దలతో ముఖాముఖి మాట్లాడారు. ఏవైనా ఇబ్బందులుంటే తెలుసుకుని పరిష్కరించాలనే ఉద్దేశ్యంతోనే ఈ సమావేశం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు. అనంతపురం జిల్లా... మత సామరస్యానికి ప్రతీక అని, జూన్ 07 వ తేదీ బక్రీద్ పండుగను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంతోషంగా జరుపుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే వార్తలపై అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే పోలీస్ అధికారులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు
బక్రీదు పండుగను అన్ని మతాల వారు పరస్పరం సహకరించుకొని సోదర భావంతో పండుగను జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని భద్రతా ఏర్పాట్లు చేపట్టామని... ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లా ఎస్పీపి జగదీష్ సూచించారు.

## మెగా డీఎస్సీపరీక్షల నిర్వహణపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, జూన్ 5:** మెగా డీఎస్సీపరీక్షల నిర్వహణపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. జిల్లాలో మెగా డీఎస్సీ నిర్వహించు సంస్కృతి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ బిజినెస్ కేంద్రాన్ని ఈరోజు సందర్శించారు. ముందస్తు ఏర్పాటలో భాగంగా జిల్లాలో మెగా డీఎస్సీ నిర్వహించు సంస్కృతి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ బిజినెస్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ నిర్వహణ06/06/2025 నుండి 30/06/2025 వరకు ఉదయం 9.30 నుండి 12 వరకు మధ్యాహ్నం 2.30 నుండి 5.00 గంటల వరకు రెండు సెషన్స్ లో పరీక్షలు జరుగుతాయని పరీక్షల నిర్వహణ కొరకు పోలీసు, రెవెన్యూ ,విద్యుత్ శాఖ , వైద్య ఆరోగ్యశాఖ విద్యాశాఖ సమన్వయంతో సదరు పరీక్షలను విజయవంతంగా నిర్వహించుటకు తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. మెడికల్ క్యాంపు అందుబాటులో ఉండాలని, నిరంతరం విద్యుత్ సౌకర్యం ఉండాలని, త్రాగునీరు, కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సూర్యనారాయణ రెడ్డి పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప తాసిల్దార్ బి కళ్యాణ్ చక్రవర్తి మండల విద్యాశాఖ అధికారి ఖాదరవలి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విజయవాడ రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.850 కోట్లు..

- ఎంపి కేశినేని శివనాథ్
- 4వ డివిజన్‌లో రూ.70 లక్షల వ్యయంతో పలు రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన
- శంకుస్థాపన చేసిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్





**అంకుశం ప్రతినిధి విజయవాడ: జూన్ 5:** విజయవాడ రైల్వే స్టేషన్ ను పిపిపి విధానంలో అభివృద్ధి చేసేందుకు రూ.850 కోట్లను మంజూరు చేయడానికి నీతిఆయోగ్ ఆమోదం తెలిపింది. మూడు సంవత్సరాల్లో రైల్వేస్టేషన్‌ను పూర్తి స్థాయిలో ఆధునీకరణ పద్దతిలో అభివృద్ధి చేస్తామని, వచ్చే నెలలోనే రైల్వే స్టేషన్ అభివృద్ధికి టెండర్లు పిలుస్తారని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్ సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలోని సుమారు రూ.70 లక్షల అంచానా వ్యయంతో చేపట్టిన వివిధ రోడ్ల నిర్మాణ పనులను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో తూర్పు నియోజకవర్గ పరిధిలోని కాలనీలను అభివృద్ధి చేయడం చాలా ఆనందంగా వుందన్నారు.అలాగే విజయవాడ రైల్వే స్టేషన్ లో జరగబోయే ఆధునీకరణ పనులు గురించి వివరించారు. నీతిఆయోగ్ నుంచి నిధులు రాబట్టేందుకు విశేష కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, సహకరించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో నడుస్తూ ప్రతినిత్యం ప్రజల చెంతనే వుంటూ వారి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రజాసేవ చేయటంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌ను తాను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళుతున్నానని ఎంపీ కేశినేని శివనాథ్ చెప్పారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మట్లాడుతూ విజయవాడ అంటే రాష్ట్ర రాజధాని నగరం అని అన్నారు. రైల్వేస్టేషన్ నిర్మాణానికి రూ.850 కోట్లు మంజూరు చేయించడం అంటే ఎంపీ కేశినేని శివనాథ్‌ను అభినందించాల్సిన విషయన్నారు. ఆటోనగర్‌కు నీళ్ళు ఇచ్చేందుకు కూడా ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారని త్వరలోనే ఆటోనగర్ వాసులు శుభవార్తను వింటారని చెప్పారు. మంచినీటి ధార మాదిరిగా విజయవాడ అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిధులను విడుదల చేస్తున్నారని చెప్పారు. విజయవాడ నగర అభివృద్ధికి డీపీఆర్ రూపోందించి ఇస్తే ఎన్ని వేల కోట్ల రూపాయలు అయినా మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ జాస్తి సాంబశివరావు,అనంత పద్మనాభ మూర్తి, కార్పోరేషన్ ఈఈ సామ్రాజ్యం, ఏఈ దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలి







- చెట్లుపెంచడం ఎంత కష్టమో తెలుసుకోండి
- ఇష్టానుసారంగా చెట్లు కొట్టే విధానం మారాలి
- ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- పంపనూరు నగరవనంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే, కలెక్టర్
- నాటిన ప్రతి మొక్క.. మహావృక్షంగా మారాలన్న సునీత


**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 5:** చెట్లు నరకడం చాలా తేలికైన పనిఅని.. అయితే ఒక మొక్కను పెంచి వృక్షంగా మార్చడం ఎంత కష్టమో ?ఒకసారి ఆలోచించుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఆత్మకూరు మండలంలోని పంపనూరు నగరవనంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఎమ్మెల్యే పరిటాల సునీత, సిఎఫ్ఓ యశోదాబాయి, డిఎఫ్ఓ తదితరులు పాల్గొన్నారు. వనంలో సుమారు 400మొక్కలు నాటి నీరు పోశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదాం.. ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారిద్దాం.. పచ్చని పుడమిని భావితరాలకు అందిద్దాం అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంకల్పంతో రాష్ట్రంలో కోటి మొక్కలు నాటుతున్నట్టు చెప్పారు. అనంతపురం జిల్లాలో 3. 80లక్షలు.. పంపూనూరు నగర వనంలో 400మొక్కలు నాటుతున్నారన్నారు. చిన్న చిన్న మొక్కలు నాటితే అవి పెరిగే సమయంలోనే దెబ్బతింటున్నాయని.. అందుకే ఈ ఏడాది పెద్ద మొక్కలే నాటుతున్నట్టు చెప్పారు. వీటిని సంరక్షించే బాధ్యత అటవీశాఖ సిబ్బందిదేనన్నారు. పీర్ల పండుగ సమయంలో కానీ, విద్యుత్ ఫోల్స్ కు అడ్డు ఉన్నాయన్న కారణంతో చెట్లు విచ్చలవిడిగా నరుకుతుంటారని.. ఇది సరైంది కాదన్నారు. పీర్ల పండుగకు ఎక్కడైనా తొలగించిన చెట్లను మాత్రమే వినియోగించుకోవాలని.. ఎక్కడా పచ్చని చెట్లను కొట్టవద్దని సూచించారు. అలాగే విద్యుత్ శాఖ సిబ్బంది కాస్త మనసు పెడితే పెద్ద వృక్షాలు కొట్టకుండా లైన్లు మార్చవచ్చన్నారు. దీనిపై విద్యుత్ శాఖ ఎస్ఈ కూడా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్లాస్టిక్ నిర్మూలనకు కూడా ప్రజలంతా తమ వంతుగా బాధ్యత తీసుకోవాలన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో పంపూనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, లక్ష్మీనరసింహస్వామి క్షేత్రాలకు సమీపంలో ఇలాంటి వనం ఉండాలని భావించామన్నారు. అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో దీనిని ఏర్పాటు చేసి.. పర్యాటక ప్రాంతంగా మార్చామన్నారు. కానీ గత ఐదేళ్లలో



ఇది పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రస్తుతం ఈ పార్కు అభివృద్ధికి ముఖ్యమంత్రి గతంలోనే హామీ ఇచ్చారని.. దీనిపై ఒక నివేదిక ఇవ్వాలని అటవీశాఖ అధికారిణి యశోదాబాయి సూచించారు. ఇక్కడ భక్తులకు, పర్యాటకులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా వనాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు....

## గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టాలి

- : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారిద్దాం..
- : వివిధ ప్రభుత్వ కార్యక్రమాల్లో అధికారులు ఎవరు బొకేలను ఇవ్వరాదు
- : బొకేలకు బదులుగా పూలు, మొక్కలను అందించాలి
- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 05 :** జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టే చర్యలు మొదలవుతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. పట్టణ ప్రాంతంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం జరిగిందని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించే చర్యలు మొదలవుతాయన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారిద్దామని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో వివిధ ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎవరూ బొకేలను ఇవ్వరాదని అధికారులకు సూచించారు. ఈ విషయాన్ని ప్రజలు కూడా గమనించాలన్నారు. ఎవరూ కూడా ప్లాస్టిక్ బొకేలను ఇవ్వరాదని పూలు, మొక్కలను అందించాలని, అధికారులు, ప్రజలు అందరూ కూడా దీనిని పాటించాలని కోరారు. ప్రభుత్వ సమావేశాల్లో అధికారులంతా ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ లను వాడుతున్నారని, అలా కాకుండా ఎవరికి వారే స్టీల్ బాటిల్స్ లో నీరు తెచ్చుకోవాలన్నారు. అన్ని రకాల ప్లాస్టిక్ వాడకాన్ని దశలవారిగా నిర్మూలించడాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ ఉపయోగించని జీవన విధానాన్ని అధికారులు, ప్రజలు అలవర్చుకోవాలని, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## సత్య సాయి జిల్లా
# జూనియర్ మహిళల హాకీ జట్టు ఎంపిక.



**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 5:** హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈనెల 6 వ తేదీ నుండి 8వ తేదీ వరకు భీమవరంలో జరగనున్న 15వ రాష్ట్రస్థాయి జూనియర్ మహిళల హాకీ పోటీలలో పాల్గొనే హాకీ శ్రీ సత్యసాయి జిల్లా జట్టును హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్,సత్యసాయి జిల్లా సెక్రెటరీ బంధనాథం సూర్య ప్రకాష్,హాకీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు బి.వి శ్రీనివాసులు పత్రికా ముఖంగా ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా జట్టు ఎంపిక ప్రక్రియ జూన్ 1 వతేదీ ఆదివారం స్థానిక క్రీడా మైదానంలో జరిగిన విషయం విదితమే జట్టులో సభ్యులుగా సింధు, ప్రవిత, మధురిమా బాయ్, వైష్ణవి, హేమ,దివ్య, నసీమా, వర్ష,హర్షిత ,నవ్యశ్రీ, దుర్గ, శివగంగా, శ్రీలేఖ, మోక్షిత, గుణశ్రీ, వరలక్ష్మి, ఉషశ్రీ, హర్షిత,లు ఎందుకైనారన్నారు. ఈ జట్టుకు కెప్టెన్ గా సింధు, కోచ్, మేనేజర్ గా మారుతీ కుమార్, అరవింద్ గౌడ్, వ్యవహరించనున్నారు అని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటి, జిల్లా జట్టును విజేతగా నిలపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హాకీ సత్యసాయి జిల్లా సెక్రటరీ సూర్యప్రకాష్, సత్యసాయి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గౌరీ ప్రసాద్,హాకీ సత్యసాయి జిల్లా జాయింట్ సెక్రటరీ అరవింద్ గౌడ్, జెన్నే చంద్రశేఖర్, ఉడుముల కిరణ్ సత్య సాయి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ కోచ్ హస్సేన్,పాల్గొన్నారు. ఎంపికైన జిల్లా జట్టుకు హాకీ సత్యసాయి జిల్లా గౌరవ అధ్యక్షులు బండి వేణుగోపాల్,పల్లెం వేణుగోపాల్, వైస్ ప్రెసిడెంట్ ఉడుముల రామచంద్ర, మహమ్మద్ అస్లాం, ఊకా రాఘవేంద్ర, ట్రెజరర్ అంజన్న, డైరెక్టర్లు మారుతీ, అమునుద్దీన్, ఇర్షాద్, శుభాకాంక్షలు తెలియజేశారు.

## బొట్ల వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న దారపనేని



**కనిగిరి జూన్ 5 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తిరగండ్లదిన్నె గ్రామ వాస్తవ్యులు బొట్ల కోటయ్య (తెల్లయ్య) శ్రీమతి వెంకటనారాయణమ్మ దంపతుల ద్వితీయ కుమారుడు చిరంజీవి పవన్ కళ్యాణ్ యాదవ్, సీఎస్ పురం మండలం కొవిలంపాడు (మిట్టపాలెం) వాస్తవ్యులు ఎలిక వెంకటనారాయణ శ్రీమతి బాలమ్మ దంపతుల కనిష్ట పుత్రిక లక్ష్మీ సౌభాగ్యవతి నాగ పద్మ ల వివాహ వేడుకలు గురువారం ఉదయం 4 గంటలకు తిరగండ్లదిన్నె గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ మహోత్సవ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని ముత్యాల పందిరిలో వేదమంత్రాల మధ్య కొత్త జీవితంలో అడుగుపెడుతున్న వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీటీసీ బొట్ల నాగార్జున, మాజీ సర్పంచ్ మల్లెబోయిన గురుబ్రహ్మం, గోపి, మల్లె బోయిన బాల బ్రహ్మయ్య, రాజు, శివరామయ్య, బ్రహ్మయ్య, శివశంకర్ ,మేకల బాల గంగయ్య, బొట్ల కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, మట్లె రాహుల్ యాదవ్, యరశింగు రాయుడు, నుచ్చుపొద ఫిషర్ మెన్ కమిటీ మాజీ అధ్యక్షులు కౌలూరి ఖాజా రహమతుల్లా, గోసుల సురేంద్రబాబు (చంటి) నిజాముద్దీన్, బొట్ల వారి కుటుంబ సభ్యులు, మల్లె బోయిన వారి కుటుంబ సభ్యులు ఎలికా వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 05:** రంగంపేట మండలం రంగంపేట ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలను నాటి, పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రతిజ్ఞ చేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రంగంపేట మండల ఎన్ డి ఏ నాయకులు తోపాటు ఈ కార్యక్రమంలో రంగంపేట మండల, రంగంపేట గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## షిరిడి సాయిబాబా వారి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దంపతులు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 05:** రంగంపేట మండలం వడిశలేరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ షిరిడి సాయిబాబా వారి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త , మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సం



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 05:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి, వాటి సంరక్షణ చేపట్టాల్సిన భద్యత అందరిపైనా ఉందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంధర్భంగా మండపేట మండలం, ద్వారపూడి పి.హెచ్.సి నందు గురువారం ఆయన మొక్కలు నాటారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచి, పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే ఆదర్శంగా నిలపాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ ప్రధానమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, మండపేట మండల అధ్యక్షులు కర్రి తాతరావు, మాజీ మండల అధ్యక్షులు యరగతపు బాబ్జి, అడబాల బుల్లబ్బు, పల్ల బాబు, పల్ల వాసు, తానంకి చంద్రశేఖర్, లక్ష్మణ్, ఎన్.ఎస్.ఆర్.ఎస్.నాయుడు, లక్ష్మి వీరభద్రరావు, మండా వీరభద్రరావు, వర్రె వీరబాబు, కొమ్మన సూరిబాబు, పిల్లా తాతాలు, ఎంపిడిఒ, పి.హెచ్.సి సిబ్బంది, తదితర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 05:** బిక్కవోలు మండలం తొస్సిపూడిలాకుల వద్ద ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కను నాటి, ప్రతి ఒక్కరు ఇంటి వద్ద మొక్కలను నాటాలని, డ్వాక్రా మహిళలకు మొక్కలను అందచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల, తొస్సిపూడి గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.